# తొలగిన ముసుగు

హుందాగేటూ, చాలంత ప్రక్కలా విశాలస్థలముగల భవనము, పరాసరి గోడలు, ప్రక్కన క్రోటను మొక్కలు, గచ్చుగోడపైని లతలు, అచ్చుటచ్చుట కుండీలు గుట్టలవలె ఎర్రని మందార పుష్పాలు. మోటార్ సైకిల్‌కు ఒకప్రక్క గేరజి, క్రింద పొడుగు గదులు, పైన పొడుగు గదులుగల పాలరాతిమేడ, రెండుహాలులు, రెండు ముఖాల-అభినవ ప్రకృతిశోభను చవిచూపి స్తుంది.

హాలులో రెండుసోఫాలు, ఓ ప్రక్కన రెండుకుర్చీలు, ఇంకో ప్రక్కగా అద్దాల బీరువా ఉన్నాయి. మధ్యలో రెండు టేబిల్లు, ఒకదానిపై పుస్తకాలూవున్నాయి కిటికీలకు అమర్చబడిన, నీలిరంగుగల పల్చని తెరలు గాలికి రెపరెపలాడుతున్నాయి గోడ లకి కొన్ని ప్రకృతిదృశ్యాల చిత్రాలు ముచ్చ టగా అమర్చబడివున్నాయి. దంతపు బొమ్మ లు ఇంద్రధనుస్సును జ్ఞప్తికి తెస్తు న్నాయి.

వెనుక విశాలమైన వరండా. ముందు బాల్కనీలో కొన్ని పూలమొక్కలు, వెనుక వరండాలో కొన్ని మల్లెతీగలు, సన్నజాజి తీగలు వ్యాపించివున్నాయి. మేడమీద మరోహాలులో శోభ తన వీణ, వార్తాపత్రి కలు, చిత్రలేఖనానికి సంబంధించిన సామా నులు ఉన్నాయి. ఒక మూల స్టాండు, దానిపై కాన్వాసు ఫ్రేము అమర్చబడి వున్నాయి. మధ్యలో ఒక టేబిలుపై వాటర్ కలర్సు డబ్బాలు, బ్రష్షులు ఒక క్రమంలో ఉన్నాయి. హాలులో గోడపైని ప్రసిద్ధ చిత్రాలు కొన్ని, శోభ చిత్రించినవి కొన్ని ఫ్రేములలో అలంకరింపబడి ఉన్నాయి.

అది శోభ కొత్తగా కాపురానికి వచ్చిన రోజులు. ఆమె ఇంటరు ప్యాసయినది. పదు నెనిమిది ఇరవై సంవత్సరాలమధ్య వయస్సు వుంటుంది. ఆనందంగా, తన భర్తయైన ప్రభాకర్‌తో కష్టసుఖములను పంచుకుని కాలం గడుపుదామని ఉబలాటపడుతోంది.

ప్రభాకర్ మంచి టెన్నిస్ ఆటగాడు. ఒడ్డూపొడుగూ ఉన్నవాడు. ఇంతోఅంతో పేరూ కీర్తీ ఉన్నవాడు పట్నంలో మేడమిద్దె ఉన్నవాడు కాలేజీలో కెమిస్ట్రీ లెక్చ రర్‌గా పనిచేస్తున్నాడు.

అతను రెండువందలకుపైగా జీతం తెస్తు న్నాడు. ఇంకా భూవసతివలన మరోవెయ్యి రూపాయలదాకా వస్తుంది. అదిగాక వర్ధమాన ప్రయివేట్లవలన, పరాసరి రెండువందలు వస్తాయి. రోజులు హాయిగా గడుస్తున్నాయి. శోభకు కావలసిన చీరలు, అనుకున్నవల్లా జరిగిపోతున్నాయి. వీణ సంగీతపాఠము చెప్పించుకుంటూవుంది. చిత్రలేఖనంలో అభిలాష ఎక్కువగా ఉండడంచేత అది కూడా నేర్చుకుంటోంది. కష్టమనేదేమిటో తెలియని రోజులవి.

ప్రభాకర్ సాధారణంగా కాలేజీ యింటికి వచ్చినపుడే టెన్నిస్ రాకెట్ తనతో తీసుకు పోయి కాలేజి అయిన తరువాత కనీసం రెండుసెట్లు అయినా ఆడి ఆరున్నరగంటలకి ఇంటికి చేరుకుంటాడు. నీళ్ళుపోసుకుని కొద్ది సేపు విశ్రాంతి తీసుకొని భోజనంచేసి, తమల పాకులు నముల్తూ రేడియో పెట్టుకుంటాడు. అప్పుడే ఒకపుస్తకంకూడా పట్టుకుంటాడు రేడియోవింటూనే పుస్తకంకూడా చదువు తాడు. మధ్యమధ్య భోజనం చేస్తున్న

**నిష్ఠల జోగారావు**

భార్యతో ఏవోకబుర్లు ఆడుతూఉంటాడు. కొద్దిసేపు అయినతరువాత చదువులో పడ తాడు. ప్రభాకర్ చదువయేసరికి శోభ ఒక్కొక్కప్పుడు మంచినిద్రలో ఉంటుంది ఆంధ్రపత్రికనో, భారతినో ప్రక్కలో పెట్టుకుని పడుకుంటుంది.

ఆనాడు శోభ మధ్యాహ్నమే ప్రభాకర్‌తో "సాయంత్రం తొందరగా రండి సినిమాకు వెళ్దాం" అంది. ప్రభాకర్ ఆరోజు ఆటకూ వెళ్ళకూడదని రాకెట్ తీసుకువెళ్ళలేదు. కాలేజీలో పనూ క్లాసులు లేకపోవుటచేత తొందరగానే ఇంటికి చేరుకున్నాడు అప్పటికే శోభ శోభాయమానంగా ప్రకా శిస్తోంది, తెల్లని జార్జెట్ నైలాన్ చీరలో, పాదాలంకారాలతో.

> తండ్రి: రాత్రి సినిమాలో ప్రేమగీతాలు పాడుతున్నది ఎవరమ్మా?
>
> కూతురు: ఎన్నింటికి నువ్వు విన్నావో చెబితే ఎవరో చెప్ప గలన్నాన్నా.

ఆరుమప్పావు అయింది. ప్రభాకర్, శోభ సినిమాహాలులో బాల్కనీలో కూర్చు న్నారు. పాటలు వినవస్తున్నాయి. ఇంకా ఆట మొదలుపెట్టలేదు. ఒక్క లైటుమాత్రం కొద్దిగా వెలుగుతోంది. ఇంతలో ఒక అమ్మాయి, రెండుజడలతో, ప్రక్కన తమ్ముడి సహాయంతో, బాల్కనీలోనికి తడుముకొంటూ సీటుకోసం చూస్తూవుంది. శోభ చూస్తూనేవుంది కొద్దిదూరంలో సీట్లు ఉన్నప్పటికీ, ఆ అమ్మాయి ప్రభాకర్ ప్రక్కనే కూర్చొని, తమ్ముడిని రెండో ప్రక్కన కూర్చోమని చెప్పింది.

శోభ చదువుకున్నదైనప్పటికీ, కొద్దిగా అసూయకలిగింది; ఆమె ఇంత చేరువగా కూర్చున్నందుకు, తనతో సమానస్థాయిలో కూర్చున్నందుకు. కాని చేసేదేముంది? శోభ సినిమా చూస్తోంది. రెండుకళ్ళూ తెరపైనే వున్నా ఒకకంటితో ప్రక్కన ఉన్న అమ్మాయిని కనిపెడుతూనే ఉంది. ప్రభాకర్ మాత్రం ఇది గమనించలేదు శోభకి ఉండబట్టలేదు. సినిమా చూస్తూనే

"ఆమె ఎవరండీ?" అనడిగింది

"ఆమె జమున. తెలియనట్లు అడుగు తున్నావే?" అని ప్రశ్నించాడు.

"ఆమెకాదండీ, యీమె," అని తిరిగి అడిగింది శోభ.

ప్రభాకర్ కిమాత్రం ఆమె అడిగిన ప్రశ్నకి సందర్భం తెలియలేదు. ముభావంగా ఊరు కున్నాడు మధ్యమధ్యలో ఆమెజడలు కద పడంలో ప్రభాకర్ పైపువచ్చి తగులుతు న్నాయి ఆ అమ్మాయి చేతులు అప్పుడప్పుడు కదులుతున్నాయి. ఆమె తెరమీది వ్యక్తు లతో ఏకీభావం చెందిచూస్తోంది ఒక్కొ క్కప్పుడు కూనిరాగములు తీస్తూంది ప్రక్కన ఎవరన్నది గ్రహించలేదు

కథ రసపట్టులో ఉండగా, 'విశ్రాంతి' అను మూడు అక్షరాలు పెద్దవిగా తెరమీద ప్రకాశించాయి లైట్లు ఒక్కసారిగా చీక టిని పోగొట్టినాయి. ఇంతలో కిళ్ళీ, బీడీ, సోడా అన్న ముక్తపదాలు మారు మ్రోగాయి.

శోభ చీకటిలోనుంచి వెలుతురులోనికి పడింది. ఆ అమ్మాయి రూపలావణ్యములు పరీక్షించటానికి ఒక్కసారి అవకాశం కలిగింది.

ఆ అమ్మాయికూడా ప్రక్కనున్న ప్రేక్ష కులను చూసింది ఒకసారి, గిబిక్కరయి, తెప్ప రిల్లి "నమస్కారమండీ" అనగలిగింది. ప్రభాకర్ 'యస్ వెరీగుడ్,' అన్నాడు. తరువాత ఆ అమ్మాయి కొద్దిగా జరిగి మరో సీటులో కూర్చుంది

"ఆ అమ్మాయి ఎవరండీ?" అంది శోభ

"ఆ అమ్మాయిపేరు సరోజ కాలేజిలో బి ఏ సీనియర్ చదువుతోంది చాలా తెలి వైంది. అందరితో కలిసిమెలిసి ఉంటుంది.



"ఆమె జమున. తెలియనట్టు అడుగుతున్నావే?" అని ప్రశ్నించాడు.
"ఆమె కాదండి, యీమె" అని తిరిగి అడిగింది శోభ.

అన్నాడు ప్రభాకర్.

ఇంతలో లైట్లు తిరిగి ఆరిపోయాయి చీకటి ఆవరించింది—శోభలో కూడా

సినిమా నడుస్తూంది శోభ మనస్సు శీఘ్రముగా పరుగిడుతూంది ఏవో ఆలోచనలు తిగముకు వస్తున్నాయి ఎలాగైతేనేం సినిమా పూర్తయింది. ప్రభాకర్, శోభా వార్లు చేరుకున్నారు ఆ రాత్రి సుముఖంగా నడవలేదు

*  *  *

మరుసటిరోజు ప్రభాకర్ కాలేజీకి వెళ్ళిపోయాడు శోభ కెంగుచేతో ఆ రోజు చురుకుగా లేదు తన సంగీత చిత్ర లేఖనాలలో ఆసక్తి చూపించలేదు ఏవో పుస్తకాలు చూస్తూంది, టేబిలుదగ్గఱ నిబడి. టేబిల్ పైని పుస్తకాలు గులుపుతోంది అక్కడక్కడ పుసకాలు పేజీలు త్రిప్పుతూంది. ఓ కెమిస్ట్రీ పుస్తకములో ఓ కార్డు సైజు ఫోటో ఆమె కంటబడి ఆమె నేత్రాలని ఆపింది ఆమె తిరిగి పేజీ త్రిప్పి ఆ ఫోటోను నిదానంగా చూసింది ఫోటోలో అమ్మాయి ఎవరు? ఇంకెవ్వరు? సినిమాలో రాత్రి తారసిల్లిన అమ్మాయే సరోజ! ఆమె మనసులోని ఆవేశాశ్వములు పగ్గాలు తెంచుకుని పరుగెత్తుతున్నాయి ఆమె చేతులలో నుండి కళ్ళెములు జారాయి ఆమె అనుమానం మరింత విషపూరితం అయింది ఆమె మనస్సు మేఘావృతమై బరువెక్కింది దగ్గరగానున్న పేము కుర్చీలో కూలబడింది.

నాలుగైంది. ఎండ వేడిమి తగ్గి చల్లబడింది శోభకి ఉష్ణోగ్రత తగ్గి తిరిగి తెలివి తెచ్చుకుంది. గదిలోనుండి హాలులోనికి వచ్చి పచార్లు చేస్తోంది తన వస్తువులను ఒక నూతన వ్యక్తిలాగ నలుమూలలా కొత్తగా చూస్తోంది నలుమూలలనున్న వస్తువులు మారిపోయాయా? తను మారిపోయిందా? అనేది ఆమెకొక ఆలోచన

ఇంతలో ప్రభాకర్ ఆ రోజున ఎంగుకో తొందరగా వచ్చాడు శోభకోసం నేరుగా మేడపైకి వచ్చాడు. హాలులో ఒక మూల శోభ ఏవో ఆలోచిస్తూ కూర్చుంది ప్రభాకర్‌కి ఆ వాతావరణం కొత్తగా ఉంది

"ఏం శోభా! ఏమిటిది? ఈ కూర్చోవడం ఏమిటి? ఏం వచ్చింది?" అని ప్రభాకర్ ప్రశ్నించాడు.

కాని ఆమె మనస్సు అక్కడ లేదే జవాబు చెప్పేందుకు రెండోసారి గట్టిగా అడిగాడు.

ఆమె దృక్కులు అతనివైపు తిరిగాయి. గాని జవాబులేగు రానివ్వ ఆమె పెదవులని వేధిసోంది.

"ఏమీలేదు ఆఁ ఏదో తలనొప్పిగా ఉంది," అంది శోభ ముభావంగా


ప్రభాకర్ మాత్రం నమ్మలేదు. 'ఆఁ అది కాదు,' అన్నాడు

'అది కాకపోతే మీరే చెప్పండి. మీకు అన్నీ తెలుసుగా' అంది శోభ

'తెలిసినా చెప్పే శక్తి వుండొద్దూ!' అన్నాడు ప్రభాకర్ అప్పటికి శోభకి కొంత శక్తి వచ్చింది.

"శక్తి లేకపోతే చేసేవన్నీ ఎలాగు చేస్తారు? భౌతిక రసాయనిక శాస్త్రజ్ఞులంతా, చూడ్డానికి కూడ శక్యంకాని పరమాణువులో నున్న ఒక భాగంనుండి అపరిమితమైన శక్తిని ఎలా పుట్టింపజేస్తున్నారు?" అంది ఉపన్యాస ధోరణిలో శోభ.

ప్రభాకర్‌కి ఏమీ పాలుపోలేదు. వ్యవహారం కొత్తగా కనబడుతూంది.




# చదవాలి - సుఖ పడాలి!

దాంపత్య జీవితంలో బలహీనులయి, నాశనమయ్యేవారి నుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న అనేక అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి స్వప్నస్ఖలనం ఇతర గురభ్యాసాలు చెడ్డవే అయినను, వాటివల్ల అందరూ అనుకొనే ప్రమాదాలులేవని నిరూపించిన వివరాలు, ఒకవంతు వీర్యానికి 80 వంతుల రక్తం నష్టం అవుతుందనేది అబద్ధమని రుజువుచేసిన వివరాలు, బీజాలు హెచ్చుతగ్గులు, నొప్పులువల్ల, బుడ్డ వరిబీజాలు రాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలు, సుఖవ్యాధులు రాకుండాను, వస్తే పోగొట్టుకోవటానికి అనుభవమార్గాలు, శీఘ్రస్ఖలన కారణమున విచారించేవారి నుద్ధరించుటకు నవీనముగా కనుగొన్న వివిధ మార్గాలు, గర్భనిరోధ మార్గాలు మొదలయిన వెన్నో అంగులో వున్నాయి. రచన: ఎ యస్ మూర్తి, యం ఏ అనేక వందల అమూల్య విషయాలు తెలుసుకొని, మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవటానికి మీరు వెంటనే చదవవద్గ్గ పుస్తకం వెల రూ. 8-50. పోస్టు ఖర్చులు ఉచితం ఇవి క్రిందిచోట మాత్రమే దొరుకును 'దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రాకు ఉత్తరం వ్రాస్తే వి పి పోస్టు ద్వారా మీకు ఈ పుస్తకం వెంటనే పంపబడును త్వరగా వ్రాయండి

SWASTIK.


# తొలగిన మబ్బు

'ఏమిటికథ శోభా?' అన్నాడు ప్రభాకర్ దగ్గరికి వస్తూ.

జవాబులేదు—శోభ నోటినుండి ఆమె ఆమెచేతిలో ఇంకా 'కెమికల్ ఎనర్జీ' అనే పుస్తకముంది.

నలుమూలలా హాలులో గలయచూశాడు ప్రభాకర్ ఓ ప్రక్కన వీణగుడ్డ ప్రక్కగా పడివుంది మరోప్రక్క రంగుల డిష్‌లు, రంగులూ క్రిందపడి చెల్లాచెదరయి యున్నాయి ఉదయము స్టాండ్ పైనున్న చిత్రమునంగు తేలికగానున్న నీలిమబ్బులు దట్టమైన నలుపు రంగుతో బరువెక్కినట్లు కనబడుతున్నాయి వాతావరణంలో ఒక్కసారి తెలియనిమార్పు వచ్చినట్టనిపించింది.

ప్రభాకర్ యీ గాలి దుమారం దాటేందుకు, ఆలోచనమార్చి "కాఫీ తయారయిందా శోభా?" అని అడిగాడు

"క్రిందకుపదండి" అని ముక్తసరిగా జవాబు వచ్చింది శోభనోటినుండి

అది పనివేలు ప్రభాకర్కి ఇద్దరూ క్రిందకి దిగారు డికాక్షన్ ఓ ఫ్లాస్కునుండి గ్లాజుగ్లాజులోనికి పోసింది. మరోఫ్లాస్కులో నున్నపాలని మరోక గ్లాసులోనికి పోసింది. కాని పాలు విరిగి ముక్కలు, తెల్లని నీరుగా మారినాయి

"పాలు విరిగాయే" అంది శోభ ఏమీ చేయడానికి తోచక

'ప్రకృతి మనసుతోపాటే ఏమీ విచారించకు, పాలమనిషి వస్తుందిలే తొందరలేగు' అన్నాడు ప్రభాకర్

ఇంతలో తలుపు చప్పుడు, పాలమనిషి కేకలు వినబడాయి శోభ పరుగెత్తుకునివెళ్ళి తలుపు తీసింది

పాలమనిషి, తర్వాత సరోజ.

పాలుపోయించుకుని 'రా సరోజా' అనగలిగింది శోభ

సరోజ భయపడుతూ రెండడుగులు హాలులోనికి వేసింది

'నా పేరు మీకెలా తెలుసు?' సరోజ అడిగింది.

'నేను తెలుసుకున్నానులే నీ చరిత్ర' అంది శోభ సరోజ నిర్ఘాంతపోయింది

'లెక్చరర్ గారు లోపల ఉన్నారా?' అనడిగింది సరోజ

'ఆ ఉన్నారు' జవాబు

'ఈమధ్య లెక్చరర్ గారినడిగి ఓ పుస్తకం నేనింటికి తీసుకువెళ్ళాను అందులో పొరపాటున మా తమ్ముడు నా ఫోటో ఉంచాడట అందులో ఉంటే తీసుకువెళ్దామని వచ్చాను' అని చెబుతూ ఉండగానే ప్రభా

కర్ లోపలినుండి హాలులోనికి వచ్చాడు.

'ఏం సరోజా యిలా వచ్చావు పని మీదా?' అని అడిగాడు ప్రభాకర్

'నమస్కారమండీ మాస్టారూ' అని ప్రారంభించింది సరోజ

ఈలోగా శోభ అందుకొని సరోజ చెప్పిన దానిని పూర్తి చేసింది చిరునవ్వుతో.

ప్రభాకర్ కూడా చిరునవ్వుకి చిరునవ్వుతో సమాధానమిచ్చాడు 'ఇదా!' అనుమాత్రం అనగలిగాడు ప్రభాకర్.

శోభ యింతలో లోపలికివెళ్ళి కాఫీకలిపి, రెండు గ్లాసుల కాఫీ ట్రేలో పెట్టి ఒకచేతితో పట్టుకుని, రెండో చేతిలో ఫోటోపట్టుకొని వచ్చి సరోజకిచ్చింది 'ఇదేనా?' అని అడుగుతూ

'కాఫీ తీసుకో సరోజా' అని శోభ మందహాసంతో ఒక గ్లాసు ఆమెకు, రెండోది తనభర్తకు అందించింది.

"మీరు కూడా" అంది సరోజ

'ఇదుగో,' అంటూ మరో గ్లాసు తీసుకు వచ్చింది

సరోజ కాఫీ తీసుకుని సెలవుగైకొని వెళ్ళిపోయింది

శోభ మనస్సు చాలా తేలికయింది—కారుమబ్బులు వర్షించిన తర్వాతి మాదిరిగా

సాయంత్రం శోభ ముఖంకడుగుకొని తెల్లని జల్తారుచీరతో సింగారించుకున్నది మేడ మీదకుపోయి తెగిన తీగెలను వీణనుండి తీసకొత్తతీగెలను బిగించి 'కుహూ' నాదమును పలికించింది

స్టాండున ఉన్న చిత్రములో కారుమబ్బులని తొలగించి తేలికగా పరుగిడుతున్న నీలిమబ్బులను, దూరముగ ఉన్న కొండలను దిగుతున్న సూర్యబింబాన్ని అరుణ కాంతులని తేలికగా చిత్రించింది శోభ.

ఇంతలో చంద్రోదయమయింది. శరదృతువేమో—మల్లెపూవులాటి పండు వెన్నెల వెల్లివిరిసింది వరండాలోని జాజి మల్లెల సౌరభాన్ని పిల్లవాయువులు మోసుకువస్తున్నాయి నింగిలో చకోరపక్షులు జంటలుగా విహరిస్తున్నాయి ఎదురుగా నున్న బాదంచెట్టుకొమ్మపై తెల్లని పావురపుజంట ముక్కులు పొడుచుకుంటూ ఏవో కూడబలుక్కుంటున్నాయి ఈ ప్రకృతిశోభను గ్రోలి ప్రభాకర్, శోభలు ఆనందముతో హాలులోనికి ప్రవేశించారు

★


యు-డి-కొలోన్ మరియు
యు-డి-కొలోన్ సోప్
టాటావారిచే తయారు చేయబడినది




## సరియైన సహవాసి

టాటావారి యు డి కొలోన్—స్త్రీ పురుషులు ఉభయులకూ పరిశుభ్ర పరచుటలో దివ్యమైనది .. దాని మనోల్లాసకరమైన చల్లదనము మిమ్ములను హాయిగానుంచును

టాటావారి యు డి కొలోన్ సోప్ — దాని గుణమునకు తగిన పరిమళముగలది ....

దాని తాజాదనము చెడకుండా నిలవుండుటకై ప్రత్యేక బంగారు రేకు కాగితపు రేపర్‌లో ప్యాక్ చేయబడినది.

**ఇవి టాటా ఉత్పత్తులు-కనుక ఇవి మంచివని మీకు తెలియును**